గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే

రవి నూతన గృహ ప్రవేశానికి హాజరైన కొత్త ప్రభాకర్ రెడ్డి

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), డిసెంబర్ 17 : బీఆర్ఎస్ అక్బర్‌పేట-భూంపల్లి మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి మంగళవారం మండల కేంద్రంలో నూతన గృహ ప్రవేశం చేశాడు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సోలిపేట సుజాతతో కలిసి నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై జీడిపల్లి రవి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మిరుదొడ్డి మాజీ ఎంపీపీ పంజాల కవితా శ్రీనివాస్‌గౌడ్, నాయకులు రంగయ్య, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కొల్గూర్‌లో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, డిసెంబర్ 17: మండలంలోని కొల్గూర్ గ్రామానికి చెందిన భాగగౌని నాగ రాజుగౌడ్ ఐదురోజుల క్రితం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కురాలకు పోచయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా అతన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గొడుగు స్వామి, గ్రామ కమిటీ అధ్యక్షుడు నరేశ్‌గౌడ్, నాయకులు గొల్ల స్వామి, సత్తాగౌడ్, మల్లేశంగౌడ్, యాదగిరిగౌడ్, సురేందర్ పాల్గొన్నారు.

చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంతోష్‌కుమార్

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్ 17: చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా వెంటనే ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు తహసీల్దార్ రహీంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించారని ఆరోపించారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశాన్ని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అసెంబ్లీలో ప్రస్తావించినట్లు గుర్తు చేశారు. పీఏసీఎస్ వైస్‌చైర్మన్ రాజిరెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ సుమలతామల్లేశం, మాజీ సర్పంచ్‌లు భాస్కర్‌రెడ్డి, జీడికంటి సుదర్శన్, అందె భూపతి, బొల్లు కృష్ణవేణిచంద్రమౌళి, మాజీ ఎంపీటీసీ భూర్గు నర్సింహులు,బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు గూడ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న బక్కి వెంకటయ్య

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), డిసెంబర్ 17: అక్బర్‌పేట-భూంపల్లి మండలం భూంపల్లిలో మంగళవారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ వైస్ చైర్మన్ బక్కి వెంకటయ్య బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. శిద్రం స్వామికి రూ. 52,500, కుర్మ రాజయ్యకు రూ.12 వేలు, దొమ్మాట రమేశ్‌కు రూ.65వేల చొప్పున సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. పీఏసీఎస్ చైర్మన్ లింగాల రాజలింగారెడ్డితో కలిసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దుకాణ సముదాయ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ప్రభాకర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అయితం శ్రీనివాస్, నాయకులు కిషన్, శ్రీనివాస్, భిక్షపతి పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న ర్యాగల సుగుణాదుర్గయ్య

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

కొండపాక(కుకునూరుపల్లి), డిసెంబర్ 17 : కొండపాక మండలంలోని అంకిరెడ్డిపల్లికి చెందిన వైదుగుల రవీందర్, దర్గా గ్రామానికి చెందిన నలికట్ట సావిత్రి, పాలమైన శ్రీనివాస్ అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందారు. బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం సహాయనిధి చెక్కులను మంగళవారం మాజీ ఎంపీపీ ర్యాగల సుగుణాదుర్గయ్య అందజేశారు. కార్యక్రమంలో దర్గా మాజీ సర్పంచ్ పోలిశెట్టి శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశం, బీఆర్ఎస్ నాయకులు నీల వెంకటేశం, నీల నర్సింహులు, బట్టు వెంకటేశ్, గజ్వేల్ కరుణాకర్‌రెడ్డి, గంగుల బాలరాజు, నర్ర శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సును ఢీకొన్న టాటా ఏస్

- ముగ్గురికి తీవ్రగాయాలు

ప్రమాదంలో దెబ్బతిన్న ఆర్టీసీ బస్సు

గజ్వేల్, డిసెంబర్ 17: ఆర్టీసీ బస్సును ఢీకొని టాటాఏస్ బొల్తా పడడంతో ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని రిమ్మనగూడ రింగ్‌రోడ్డు వద్ద చోటుచేసుకుంది. సీఐ సైదా తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మంగళవారం సికింద్రాబాద్ నుంచి సిద్దిపేటకు వెళ్తుండగా రిమ్మనగూడ రింగ్‌రోడ్డు మూలమలుపు వద్ద అతివేగంతో వచ్చిన టాటా ఏస్ బస్సు ముందుభాగంలో ఢీకొని అదుపుతప్పి రోడ్డు కిందికి దూసుకువెళ్లింది. దీంతో టాటా ఏస్‌లో ఉన్న రాయపోల్ మండలం తిమ్మక్కపల్లికి చెందిన నవీన్, జగదేవ్‌పూర్ మండలం మునిగడపకు చెందిన అసీఫ్‌అలీ, సుధీర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వెంటనే వారిని చికిత్స కోసం గజ్వేల్ దవాఖానకు తరలించారు.

పోలీసులు వస్తున్నారనే భయంతో...

మండలంలోని శ్రీగిరిపల్లి వెళ్లే మార్గంలో ప్రజ్ఞాపూర్ రింగ్‌రోడ్డు బ్రిడ్జి కింద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్నారు. దీనిని గమనించి ద్విచక్ర వాహనదారుడు ఒక్కసారిగా బ్రేక్ వేశాడు. దీంతో ద్విచక్ర వాహనం కింద పడడంతో పాటు వెనుక నుంచి వస్తున్న ఆటో బొల్తాపడింది. ద్విచక్ర వాహనం నడుపుతున్న కొనాపూర్ గ్రామానికి చెందిన పరశురాములు, ఆటోలో ఉన్న గుంటూరుకు చెందిన మొహలీఖాన్‌కు తీవ్రగాయాలయ్యాయి. వీరిని 108 సిబ్బంది ఎల్లయ్య, వర్షిత ప్రాథమిక చికిత్స కోసం గజ్వేల్ దవాఖానకు తరలించారు.

పోరాటయోధుడు దర్గ్యానాయక్

నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

చేర్యాల, డిసెంబర్ 17 : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి సాక్షిగా మిగిలిన పోరాటయోధుడు దర్గ్యానాయక్ అని సీపీఎం సీనియర్ నాయకుడు నక్కల యాదవరెడ్డి అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా దేవరుప్పుల మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన దర్గ్యానాయక్(107) మృతి చెందడంతో ఆయన సంతాప సమావేశం మంగళవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో జరిగింది.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందె బీరన్న, నాయకులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, కొంగరి వెంకట్‌మావో, బద్దిపడిగె కృష్ణారెడ్డి, ఆలేటి యాదగిరి, దాసరి ప్రశాంత్, మండల కార్యదర్శులు బండకింది అరుణ్‌కుమార్, తాడూరి రవీందర్, మహ్మద్ షఫీ, పోతిరెడ్డి రాజు పాల్గొన్నారు.

సిద్దిపేటలో మోడల్ బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అక్కన్నపేటలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

చేర్యాలలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ నాయకులు

నిరసన వెల్లువ

లగచర్ల రైతులపై అక్రమ కేసులు నమోదు చేయడంతో పాటు జైలులో నిర్బంధించి బేడీలు వేయడంపై నిరసనలు వెల్లువెత్తాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రైతులకు బేడీలు వేసి తీసుకువెళ్లడం దారుణమన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు.

– సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, డిసెంబర్ 17:

ధూళిమిట్టలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హుస్నాబాద్‌లో జరిగిన ధర్నాలో తుల ఉమ, నాయకులు, ప్రజాప్రతినిధులు

కొమురవెల్లిలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మద్దూరులో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బెజ్జంకిలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రిమ్మనగూడ రింగ్‌రోడ్డుపై స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయిస్తున్న సీఐ సైదా

గజ్వేల్, డిసెంబర్ 17: మండలంలోని రిమ్మనగూడ రాజీవ్ రాహదారి రింగ్‌రోడ్డుపై తరచూ ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా గజ్వేల్ సీఐ సైదా మంగళవారం స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయించారు. సోమవారం ఆర్టీసీ బస్సును గమనించకుండా కారు ఢీకొన్న ఘటనలో మిరుదొడ్డికి చెందిన శ్రావణి మృతిచెందగా ఆమె కుటుంబ సభ్యులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన జరిగి 24గంటలు గడవకముందే అదే ప్రదేశంలో మరో ఘటన చోటు చేసుకుంది. అతివేగంతో ఆర్టీసీ బస్సును మేకల లోడ్‌తో వెళ్తున్న టాటా ఏస్ ఢీకొనడంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి.

క్రీడా పరికరాలు వితరణ

పాఠశాలకు క్రీడాపరికరాలు అందించి ప్రారంభిస్తున్న జల్లి రమేశ్

చేర్యాల, డిసెంబర్ 17: మండలంలోని కడవేర్గు ప్రాథమిక పాఠశాలకు ఆ గ్రామస్తుడు జల్లి రమేశ్ తన కుమారుడు సంయుక్త్ పుట్టినరోజు సందర్భంగా రూ.లక్షా20వేల విలువైన క్రీడా పరికరాలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం కాసం ఉమారాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా విద్యాశాఖ అదనపు సెక్రెటరియల్ అధికారి బేతి భాస్కర్, ఎంఈవో రచ్చ కిష్టయ్య మాట్లాడారు.కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు మద్దూరు పుష్ప, గ్రామ నాయకులు, దాత జల్లి రమేశ్, స్నేహితులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

చేర్యాల, డిసెంబర్ 17: గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి తాడూరు భరత్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఎస్సీ గురుకుల పాఠశాలను ఎస్ఎఫ్ఐ బృందం సందర్శించింది. అనంతరం భరత్‌కుమార్ మాట్లాడుతూ గురుకులాల్లో నెలకొన్న సమస్యలు తెలుసుకునేందుకు వచ్చిన విద్యార్థి నాయకులకు అనుమతి ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు నరేశ్, సంజు, అఖిల్, దినేశ్, రాజు పాల్గొన్నారు.

సీఎంకు మల్లన్న కల్యాణోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత

సీఎం రేవంత్‌రెడ్డికి కల్యాణ ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఆలయవర్గాలు

చేర్యాల, డిసెంబర్ 17: కొమురవెల్లి మల్లికార్జునస్వామి కల్యాణోత్సవానికి హాజరుకావాలని కోరుతూ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో ఆలయవర్గాలు సీఎం రేవంత్‌రెడ్డికి మంగళవారం హైదరాబాద్‌లో ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సీఎంకు ఆశీర్వచనం అందించి స్వామి వారి శేషవస్త్రాలు తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు. అనంతరం సీఎం ముఖ్య సలహాదారుడు వేంనరేందర్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, ఆలయ ఈవో ఏ.బాలాజీ, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, అర్చకులు పడిగన్నగారి ఆంజనేయులు, మల్లికార్జున్, సీనియర్ నాయకులు మహాదేవుని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి హామీ నెరవేర్చాలి

వకులాభరణం నర్సయ్య పంతులును సన్మానిస్తున్న నాయకులు

చేర్యాల, డిసెంబర్ 17: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో జనగామకు వచ్చిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని వెంటనే దానిని నెరవేర్చాలని చేర్యాల రెవెన్యూ డివిజన్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు వకులాభరణం నర్సయ్య పంతులు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని వాసవి గార్డెన్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్‌నర్సయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి బీఆర్ఎస్, సీపీఎం, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జేఏసీ చైర్మన్ వకులాభరణం నర్సయ్య పంతులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డివిజన్ ఏర్పాటు కోసం పార్టీలకతీతంగా కలిసి పనిచేయాలని, రెండు లక్షల జనాభా కలిగిన చేర్యాల ప్రాంతాన్ని ప్రభుత్వం గుర్తించడం లేదని, ఎనిమిదేండ్లుగా పోరాటాలు సాగిస్తున్నా ఇప్పటి వరకు ప్రజల ఆకాంక్ష నెరవేరలేదన్నారు. భువనగిరి ఎంపీగా విజయం సాధించిన చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సైతం చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, గతంలో ఎంపీగా పనిచేసిన కోమటిరెడ్డి సైతం మాట ఇవ్వడంతో పాటు ఉద్యమంలో పాల్గొన్నట్లు గుర్తుచేశారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, మాజీ ఎంపీపీలు మేడిశెట్టి శ్రీధర్, వుల్లంపల్లి కరుణాకర్, ఏఎంసీ మాజీ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, మల్లన్న ఆలయ మాజీ చైర్మన్ మేక సంతోష్, నాయకులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, కొంగరి వెంకట్‌మావో, ఆలేటి యాదగిరి, బండకింది అరుణ్‌కుమార్, టీడీపీ అధ్యక్షుడు మిట్టపల్లి నారాయణరెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు మంద యాదగిరి, ముస్త్యాల నాగేశ్వర్‌రావు, అనంతుల మల్లేశం, మలిపెద్ది మల్లేశం, మంచాల కొండయ్య, బూరగోని తిరుపతిగౌడ్, కొలిపాక భాస్కర్, అవుశర్ల వెంకట్, సుమన్, మంచాల నారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలి

మాట్లాడుతున్న వైస్ ప్రిన్సిపాల్ చాందికుమారి

జగదేవపూర్, డిసెంబర్ 17: విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలని జగదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చాందికుమారి అన్నారు. మంగళవారం కళాశాలలో పేరెంట్ టీచర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్మీడియేట్ కమిషనర్ ఆదేశాల మేరకు పేరెంట్ టీచర్ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న తరుణంలో విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదువుకోవాలని సూచించారు. స్టడీ అవర్స్ ఏరాటు చేసి ప్రతి విద్యార్థికి ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తున్నామన్నారు. మార్చి 5నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో అధ్యాపకులతో పాటు తల్లిదండ్రులు విద్యార్థులు చదువుకునేందుకు వసతులు కల్పించడంతో పాటు పౌష్టికాహారం అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అక్రమ మట్టి తరలింపునకు అడ్డుకట్ట

వంగపల్లిలో మట్టి తవ్వకాలను అడ్డుకున్న ఇరిగేషన్, పోలీస్ అధికారులు

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్ 17: మద్దూరు మండలం వంగపల్లి ఎల్లమ్మ కుంట నుంచి నాలుగు రోజులుగా రోడ్డు నిర్మాణ పనుల కోసం ఓ కాంట్రాక్టర్ అక్రమంగా మట్టి తరలిస్తున్నాడు. మద్దూరు ఇరిగేషన్ ఏఈ సతీశ్, ఆర్ఐ రమేశ్, ట్రైనీ ఎస్సై సౌజన్య, హెడ్ కానిస్టేబుల్ నాగిరెడ్డితో పాటు పోలీస్ సిబ్బంది మంగళవారం ఘటనా స్థలానికి చేరుకొని అక్రమ మట్టి తరలింపును అడ్డుకున్నారు. మట్టితీతకు ఉపయోగించే యంత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలోని ఎల్లమ్మ కుంట నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తూ కాంట్రాక్టర్ సొమ్ము చేసుకుంటున్నాడని మాజీ ఎంపీటీసీ కూరెళ్ల రాజుగౌడ్ ఆరోపించారు.

మత్తు పదార్థాలకు బానిసకావొద్దు

మాట్లాడుతున్న ఎస్సై పరశురాములు

మిరుదొడ్డి, డిసెంబర్ 17: యువకులు మత్తు పదార్థాలకు బానిసకావొద్దు అని మిరుదొడ్డి ఎస్సై బి.పరశురాములు సూచించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, రన్ ఫర్ యాంటీ డ్రగ్స్ వ్యవస్థాపక చైర్మన్ తోట కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న రన్ ఫర్ యాంటీ డ్రగ్స్ 2 కే రన్‌ను మంగళవారం అల్వాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని యువత ఉదయం సమయంలో వ్యాయామం చేస్తే వ్యాధులు దరి చేరవన్నారు. కార్యక్రమంలో టెలికం బోర్డు డైరెక్టర్ మల్లేశం, మాజీ సర్పంచ్‌లు కిష్టయ్య, బాల్‌రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, నాయకులు దిలీప్‌రెడ్డి, ఐలయ్య, కుమార్ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల అరెస్ట్

మద్దూరు పీఎస్‌లో గ్రామపంచాయతీ కార్మికులు

గజ్వేల్ పీఎస్‌లో గ్రామ పంచాయతీ కార్మికులు

కొండపాక పీఎస్‌లో మాట్లాడుతున్న జీపీ కార్మికులు

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్ 17: డిమాండ్ల సాధన కోసం గ్రామ పంచాయతీ సిబ్బంది హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు దగ్గర చేపట్టిన ధర్నా నేపథ్యంలో మంగళవారం మద్దూరు, ధూళిమిట్ట మండలాలకు చెందిన పలువురు గ్రామపంచాయతీ సిబ్బంది మద్దూరు పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం మండల నాయకులు కొండూరి రాజ్‌కుమార్, బాగిర్తి వేణు, రాజు, ముక్క రాజు, రమేశ్, కిషన్, రేణుక, లక్ష్మి ఉన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

గజ్వేల్, డిసెంబర్ 17: గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం అక్రమంగా గ్రామపంచాయతీ కార్మికులను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా గజ్వేల్ పీఎస్‌లో వారిని పరామర్శించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు నర్సింహులు, శ్రీనివాస్, ఎల్లం, యాదగిరి, నాగరాజు, పోచయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

కొండపాక(కుకునూరుపల్లి), డిసెంబర్ 17: అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బర్మ కొమురయ్య, అమ్ముల బాలనర్సయ్య అన్నారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్మికులను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా శాంతియుతంగా ధర్నాకు వెళ్తున్న గ్రామపంచాయతీ కార్మికులను అరెస్ట్ చేయడం తగదన్నారు.

ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలి



హైదర్‌పటేల్‌ను సన్మానిస్తున్న ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, డిసెంబర్ 17: గజ్వేల్ ప్రాంతంలోని యువతను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గజ్వేల్‌లోని సంగాపూర్ మదర్సాలో మంగళవారం టెన్నిస్ వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన హైదర్‌పటేల్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, నాయకులు విరాసత్‌అలీ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ చేయూత

మృతుడి కుటుంబీలకు ఆర్థికసాయం, బియ్యం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మిరుదొడ్డి, డిసెంబర్ 17: మిరుదొడ్డి టౌన్‌కు చెందిన కుమ్మరి రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మంగళవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయంతో పాటు బియ్యం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లయ్య, కనుకయ్య, ఎల్లం, మల్లయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

ఆల్పాజోలం పట్టివేత

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 17: రెండు రోజుల వ్యవధిలో ఎక్సైజ్ శాఖ 40 లక్షల విలువ గల ఆల్పాజోలం మత్తుపదార్థాన్ని స్వాధీనం చేసుకున్నారు. సిద్దిపేట ఎక్సైజ్ ప్రొహిబిషన్ సీఐ శ్రీనివాస్ మంగళవారం వివరాలు వెల్లడించారు. మహారాష్ట్ర నుంచి భారీ స్థాయిలో ఆల్పాజోలం వచ్చిందనే పక్కా సమాచారం అందిందన్నారు. సిద్దిపేట కాకతీయ కాలనీలోని ఓ ఇంట్లో మత్తుపదార్థాలు దాచి ఉంచాడనే నమ్మదగిన సమాచారంతో డీటీఎఫ్ సీఐ శ్రీధర్, పోలీస్ సిబ్బందితో కలిసి మరుపల్లి అర్జున్ ఇంట్లో తనిఖీ చేయగా సుమారు 15 లక్షల విలువ గల 1.50కిలోల ఆల్పాజోలం పట్టు బడిందన్నారు. అతన్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామన్నారు. ఆల్పాజోలం పట్టుకున్న పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి అభినందించారు.

పెన్షన్‌దారులకు సేవలందిస్తాం

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 17: ట్రెజరీ శాఖ పక్షాన పెన్షన్‌దారులకు అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తున్నామని డీటీవో చంద్రునాయక్, ఎస్టీవో సర్సింహులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ పింఛన్‌దారుల దినోత్సవాన్ని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నిర్వహించారు. అంతకుముందు విశేష సేవలు అందించిన 12 మంది పెన్షనర్లను సత్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి, రాజిరెడ్డి, మహంకాళి, రాములు, భూంరెడ్డి, గాల్‌రెడ